**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 14.03.2025** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. 1. వికసిత్ భారత్ లక్ష్యాలను అందుకునే దిశగా భారతదేశ ఈశాన్య ప్రాంతం తదుపరి కుంకుమ పువ్వు పండించే కేంద్రంగా మారుతోందని. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ సాయంత్రం నుండి తన మూడు రోజుల అస్సాం పర్యటనను ప్రారంభిస్తారు.
3. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ తో పరస్పరం లబ్ధి చేకూర్చే ద్వి పాక్షిక వాణిజ్య ఒప్పందం పై చర్చలు జరిపేందుకు ఎదురుచూస్తున్నట్లు వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.
4. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ISRO) ఉపగ్రహ ప్రయోగాల ద్వారా దాదాపు 143 మిలియన్ US డాలర్ల విదేశీ మారక ఆదాయాన్ని ఆర్జించింది.

..................................................

**IRAN-US**

చైనా, రష్యా, ఇరాన్ దేశాలు ఇరాన్‌పై అమెరికా ఆంక్షలకు స్వస్తి పలకాలని అణు చర్చలు పున ప్రారంభం కావాలని పిలుపునిచ్చాయి. ఈ రోజు బీజింగ్‌లో కలిసిన మూడు దేశాల ప్రతినిధులు అన్ని చట్టవిరుద్ధమైన ఏకపక్ష ఆంక్షలను ముగించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పరస్పర గౌరవం సూత్రం ఆధారంగా రాజకీయ దౌత్య సంభాషణలు మాత్రమే సమస్యను పరిష్కరించడానికి ఆచరణీయమైన ఆచరణాత్మక ఎంపికగా మిగిలిపోయాయని

మూడు దేశాలు ఉమ్మడి ప్రకటనలో పునరుద్ఘాటించాయి. రష్యా ఉప విదేశాంగ మంత్రి ర్యాబ్కోవ్ సెర్గీ అలెక్సీవిచ్, ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరిబాబాది. రూపొందించిన ఉమ్మడి ప్రకటనను చైనా వైస్ విదేశాంగ మంత్రి మా జాక్సు చదివి వినిపించారు.

**NSD**

**CRUDE OIL**

ముడి చమురు ధరలు ఈ రోజు పెరిగాయి, ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ సంఘటనల కారణంగా నష్టాలు చవిచూస్తున్న చమురు సంస్థలు మునుపటి సెషన్ నుండి కొన్ని నష్టాల నుండి తిరిగి కోలుకున్నాయి. బ్రెంట్ ముడి చమురు 0.7 శాతం పెరిగి బ్యారెల్కు 70 డాలర్ల 38 సెంట్లు వద్ద . డబ్ల్యుటిఐ ముడి చమురు కూడా బ్యారెల్కు 67 డాలర్ల ఆరు సెంట్లుతో 0.7 శాతానికి పైగా ట్రేడ్ అవుతున్నాయి.

**NSD**

## GOYAL - US TRADE

అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ తో పరస్పరం లబ్ధి చేకూర్చే ద్వై పాక్షిక వాణిజ్య ఒప్పందం పై చర్చలు జరిపేందుకు ఎదురుచూస్తున్నట్లు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా ఇండియా ఫస్ట్, వికసిత్ భారత్ లక్ష్యాలు, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విధానం ఉంటుందని సామాజిక మాధ్యమ పోస్టు ద్వారా గోయల్ పేర్కొన్నారు. కాగా గతవారం పీయూష్ గోయల్ వాషింగ్టన్ సందర్శించి అమెరికా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భారత్-అమెరికాలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న నేపథ్యంలో గతవారం అమెరికాలో వాణిజ్య మంత్రి చేసిన సంప్రదింపులు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

**NSD**

**ISRO-REVENUE**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) ఉపగ్రహ ప్రయోగాల ద్వారా దాదాపు 143 మిలియన్ US డాలర్ల విదేశీ మారక ఆదాయాన్ని ఆర్జించింది. గత దశాబ్దంలో ఇస్రో మొత్తం 393 విదేశీ ఉపగ్రహాలు 3 భారతీయ కస్టమర్ ఉపగ్రహాలను వాణిజ్య ప్రాతిపదికన ప్రారంభించినట్లు అంతరిక్ష విభాగం తెలిపింది. జనవరి 2015 డిసెంబర్ 2024 మధ్య, ఈ ఉపగ్రహాలను ఇస్రో పిఎస్ఎల్వి, ఎల్వీఎం 3, ఎస్ఎస్ఎల్వి ప్రయోగ వాహనాల్లో విజయవంతంగా ప్రయోగించింది. ఆకట్టుకునే ఇస్రో ఘన చరిత్రలో యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్డమ్, సింగపూర్ లాంటి అనేక ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో సహా 34 దేశాల ఉపగ్రహాలను ప్రయోగించారు .

**NSD**

**NASA-GLOBAL SEA LEVELS RISING**

2024 లో ప్రపంచ సముద్ర మట్టాలు ఊహించిన దానికంటే వేగంగా పెరిగాయని నాసా వెల్లడించింది. గత ఏడాది సముద్ర మట్టం పెరుగుదల రేటు సంవత్సరానికి 0.59 సెంటీమీటర్లకు చేరుకుందని యుఎస్ స్పేస్ ఏజెన్సీ నివేదించింది, ఇది ఊహించిన 0.43 సెంటీమీటర్లను అధిగమించింది. ఈ వేగవంతమైన పెరుగుదల ప్రధానంగా సముద్రపు నీటి వేడెక్కడం వల్ల, హిమానీనదాలు మంచు పలకల నుండి అదనపు కరిగే నీటితో సముద్ర మట్టాల పెరుగుదలకు కారణమవుతోంది. వార్షిక హెచ్చుతగ్గులు సంభవిస్తున్నప్పటికీ, ధోరణి స్పష్టంగా ఉందని మహాసముద్రాలు పెరుగుతున్నాయని, పెరుగుదల రేటు వేగవంతం అవుతోందని నాసా జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీలో సముద్ర మట్టాల పరిశోధకుడు జోష్ విల్లిస్ అన్నారు 2024 లో, బొగ్గు వాడకం విస్తరణ సముద్ర మట్టంలో మూడింట రెండు వంతుల పెరుగుదలకు దోహదపడింది. కాగా ఇంతకు మునుపు సంవత్సరాల్లో, మంచు కరగటం కారణంగా ఈ పెరుగుదల నమోదు అయ్యేది. 2024 అత్యంత వేడి కలిగిన సంవత్సరంగా నమోదయిందని నాసా ప్రముఖంగా ప్రస్తావించింది, భూమిపై మహాసముద్రాలు మూడు దశాబ్దాలలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయని పేర్కొంది.1993 లో ఉపగ్రహ కొలతలు

ప్రారంభమైనప్పటి నుండి, ప్రపంచ సముద్ర మట్టాలు 10 సెంటీమీటర్ల వరకు పెరుగగా పెరుగుదల రేటు రెట్టింపు కంటే ఎక్కువగా ఉంది.

**NSD**

**UNSC-SYRIA**

సిరియా తీరప్రాంతంలో జరుగుతున్న విస్తృతమైన హింసను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక ప్రకటన చేయడానికి అంగీకరించింది సిరియా తాత్కాలిక పాలకులను సిరియన్లందరినీ జాతి లేదా మతంతో సంబంధం లేకుండా రక్షించాలని పిలుపునిచ్చింది. ఈ రోజు జరిగే బహిరంగ భద్రతా మండలి సమావేశంలో సిరియాపై రష్యా అమెరికా రూపొందించిన అధికారిక ప్రకటనను 15 మంది సభ్యుల కౌన్సిల్ ఏకాభిప్రాయం ద్వారా అంగీకరించిన తర్వాత ఈ ప్రకటన వెలువడుతుంది. సిరియా తీరప్రాంత ప్రాంతంలో దేశంలోని కొత్త ఇస్లామిస్ట్ పాలకులు, పదవీచ్యుతుడైన అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ విధేయుల మధ్య చెలరేగిన హింస ఘర్షణల్లో కనీసం 1,383 మంది పౌరులు, వీరిలో ఎక్కువ మంది అలవైట్లు, మరణించారని, సిరియాకి సంబంధించిన మానవహక్కుల అబ్జర్వేటరీ నివేదించింది.

**NSD**

**AMIT SHAH - ASSAM VISIT (V/C)**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ సాయంత్రం నుండి తన మూడు రోజుల అస్సాం పర్యటనను ప్రారంభిస్తారు. ఆయన జోర్హాట్ విమానాశ్రయం నుండి గోలాఘాట్ కు బయలుదేరి వెళ్లి రాత్రి డెర్గావ్‌లోని లాచిట్ బార్ఫుకాన్ పోలీస్ అకాడమీలో ఈరోజు రాత్రి బస చేస్తారు. రేపు ఉదయం, అమిత్ షా అత్యాధునిక లాచిట్ బార్ఫుకాన్ పోలీస్ అకాడమిని ప్రారంభిస్తారు. మిజోరాం బయలుదేరే ముందు డెర్గావ్ వద్ద పోలీసు అకాడమీ గృహనిర్మాణ ప్రాజెక్టుల కోసం, ముఖ్యమంత్రి హిమాంత బిస్వా శర్మ, కేంద్ర షిప్పింగ్ జలమార్గాల, ఓడరేవుల మంత్రి, సర్బనాంద సోనోవాల్ సమక్షంలో శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం ఐజ్వాల్ వద్ద జరిగే అస్సాం రైఫిల్స్ కార్యక్రమానికి అమిత్ షా హాజరవుతారు తరువాత రాత్రిపూట బస కోసం

తిరిగి గువహతికి వస్తారు. ఆదివారం కోక్రాజార్ జిల్లాలోని డొట్మా వద్ద ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్  57వ వార్షిక సమావేశంలో హోంమంత్రి ప్రసంగించనున్నారు.  అనంతరం అదే రోజు సాయంత్రం  ఢిల్లీకి తిరిగి బయలుదేరేముందు గువహతిలో ఈశాన్య రాష్ట్రాలలో  కొత్త నేర చట్టాల అమలును ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అమిత్ షా సమీక్షిస్తారు.

**NSD**

## Holi

రంగుల పండుగ హోళిని ఈ రోజు దేశ వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. పండుగ అందరిలో ఉత్సాహాన్ని, సంతోషాన్ని నింపాలని సామాజిక మాధ్యమ పోస్ట్ ద్వారా తెలియజేశారు. హోళి పండుగ చెడుపై మంచి గెలుపుకు, వసంత రుతువు ఆగమనానికి సూచన అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రజలకు హోళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని నింపాలని ఐక్యత భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

**NSD**

**NORTHEAST - SAFFRON HUB**

వికసిత్ భారత్  లక్ష్యాలను అందుకునే దిశగా  భారతదేశ ఈశాన్య ప్రాంతం కీలకమైన చోదక శక్తి అని ఈ ప్రాంతం కూడా దేశ  తదుపరి కుంకుమ పువ్వు పండించే కేంద్రంగా మారుతోందని. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖా మంత్రి  జితేంద్ర సింగ్ అన్నారు. 2021 నుండి ప్రభుత్వం చేపట్టిన మిషన్ saffronలో భాగంగా సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్  మేఘాలయ అంతటా కుంకుమపువ్వు సాగు విస్తరించిందని అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రణాళిక కోసం, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ సెంటర్ ఫర్ టెక్నాలజీ అప్లికేషన్ అండ్ రీచ్ (నెక్టార్)  నూతన  శాశ్వత ప్రాంగణం కోసం జితేంద్ర సింగ్ ఈ రోజు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ.  అరుణాచల్ ప్రదేశ్ లోని మెన్చుఖా

వద్ద, సిక్కిం లోని యుక్సోమ్ వద్ద ఇప్పుడు పెద్ద ఎత్తున కుంకుమపువ్వు సాగు జరుగుతోందని, ఇది నాగాలాండ్ మణిపూర్ లకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఈ ప్రయత్నం జమ్మూ కాశ్మీర్ లోని పాంపోర్ తరువాత భారతదేశ ఈశాన్య ప్రాంతాన్ని తదుపరి కుంకుమ హబ్‌గా మారుస్తుందన్నారు.

బైట్ ............

**NSD**

**RBI GOVERNOR-GREEN ENERGY**

వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో మన దేశం అల్ప కర్బన వినియోగ ఆర్థిక వ్యవస్థగా మారే ప్రక్రియ వేగవంతం చేయడానికి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు అందించే ఋణ సహాయాన్ని 'ప్రాధాన్యత రంగ రుణాలు' లో భాగంగా చేర్చడం ద్వారా భారత్ ముందు వరుసలో నిలిచిందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. నిన్న న్యూ ఢిల్లీలో వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలు ఆర్థిక అంశాలు పై విధాన సదస్సును ఉద్దేశించి, ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలోని కేంద్ర బ్యాంకులు సాంప్రదాయకంగా రుణ వితరణలో తటస్థ విధానాన్ని అనుసరించగా, మరోవైపు, అభివృద్ధి చెందుతున్న విపణులలోని కేంద్ర బ్యాంకులు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ఆయా దేశాల పరిస్థితులు, అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా కొన్ని రంగాలు అభివృద్ధి చెందడానికి నిర్దేశిత రుణ విధానాలను రూపొందించాయని అన్నారు.

**NSD**

## IMD - HEAT WAVE

రాబోయే రెండు రోజులలో ఛత్తీస్ గఢ్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్ లోని గంగాతీర ప్రాంతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని పలు చోట్ల వేడిగాలులు వీచే భారత వాతావరణ శాఖ అంచనా

వేసింది. రాబోయే మూడు రోజుల్లో ఒడిస్సాలోని మైదాన ప్రాంతాల్లో వేడి నుండి తీవ్ర వేడిగాలుల పరిస్థితులు ఉంటాయని తెలిపింది. తూర్పు భారతదేశంలో ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలకు పెరుగుతాయని తెలిపింది.

ఇది ఇలా వుండగా ..తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని, ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**NSD**

**IRAN-US**

China, Russia and Iran have called for an end to US sanctions on Iran and restart of nuclear talks. Representatives of the three nations who met in Beijing today emphasized the necessity of terminating all unlawful unilateral sanctions. In a joint statement, the three countries reiterated that political and diplomatic engagement and dialogue based on the principle of mutual respect remains the only viable and practical option for resolving the issue. China’s Vice Foreign Minister Ma Zhaoxu read  a joint statement, flanked by Russia’s Deputy Foreign Minister Ryabkov Sergey Alexeevich and Iran’s Deputy Foreign Minister Kazem Gharibabadi.

The talks are the latest attempt to broach the matter and come after U.S. President Donald Trump wrote to Iran’s supreme leader in an attempt to jumpstart talks.

**CRUDE OIL**

Oil prices inched up today, recovering some of the losses from the previous session due to ongoing geopolitical risks. Brent Crude was trading over 0.7 up at 70 dollars and 38 cents per barrel. WTI Crude was also trading over 0.7 percent up at 67 dollars and six cents per barrel when reports last came in.

**ISRO-REVENUE**

The Indian Space Research Organisation (ISRO) has generated nearly 143 million US dollars in foreign exchange revenue through satellite launches. The

Department of Space said that ISRO launched a total of 393 foreign satellites and 3 Indian customer satellites on a commercial basis over the past decade. Between January 2015 and December 2024, these satellites were successfully launched aboard ISRO’s PSLV, LVM3, and SSLV launch vehicles. ISRO's impressive track record includes launching satellites for 34 countries, including the United States, the United Kingdom, Singapore, and several other developed nations.

**NASA-GLOBAL SEA LEVELS RISING**

NASA has revealed that global sea levels have risen faster than anticipated in 2024. The US space agency reported that the rate of sea level rise last year reached 0.59 centimeters per year, surpassing the expected 0.43 centimeters. This acceleration is primarily due to the warming of ocean water, which causes it to expand, along with additional meltwater from glaciers and ice sheets. Josh Willis, a sea level researcher at NASA's Jet Propulsion Laboratory, stated that while annual fluctuations occur, the trend is clear: the oceans are rising, and the rate is speeding up. In 2024, thermal expansion contributed to two-thirds of the sea level rise, a shift from the previous years, when melting ice had been the dominant factor. NASA also highlighted that 2024 marked the warmest year on record, with Earth's oceans reaching their highest levels in three decades. Since satellite measurements began in 1993, global sea levels have risen by 10 centimeters, and the rate of rise has more than doubled.

**UNSC-SYRIA**

The United Nations Security Council has agreed to a statement condemning widespread violence in Syria's coastal region and calling on Syria's interim authorities to protect all Syrians, regardless of ethnicity or religion, diplomats said yesterday. The Russian and U.S.-drafted presidential statement is due to be formally adopted during an open Security Council session today, the diplomats said. Such statements are agreed by consensus. It comes after the 15-member council met behind closed doors on Syria. At least 1,383 civilians, the vast majority of whom were Alawites, had been killed in the violence clashes between loyalists of deposed President Bashar al-Assad and the country's new Islamist rulers in Syria's coastal region since March 6, the Syrian Observatory for Human Rights, repororted.

**TN - BUDGET SESSION**

The Budget session of the Tamilnadu Assembly began today with the presentation of the Budget by Finance Minister Thangam Thennarasu. Noisy scenes were witnessed in the Assembly by Opposition leader E.Palanisamy, as his request was denied by Speaker M. Appavu. The BJP members also staged a walk out. Later speaking to the media outside the Assembly, E. Palanisamy said that they had walked out as his appeal to discuss alleged graft in State run Liquor Corporation as the Enforcement Directorate had held searches related to the State Owned Company. BJP leader Nainar Nagendran said that the ruling party was involved in various mismanagement of funds. Denying the allegations, Minister Senthil Balaji said that there was no mismanagement and said that regulations were followed in procurement of liquor for TASMAC. The Agriculture Budget will be presented tomorrow.According to the Speaker's office, the discussion on Budget will be held from the 17th of this month. Tamilnadu Assembly session which began today will extend till April 30th of this year.

**AMIT SHAH - ASSAM VISIT (V/C)**

Union Home Minister Amit Shah will begin his three-day visit to Assam this evening. During his stay, he is scheduled to attend multiple programs. Mr Shah will travel to Golaghat from Jorhat Airport to spend the night at the Lachit Barphukan Police Academy at Dergaon. Tomorrow morning, the Union Minister Amit Shah will inaugurate the state-of-the-art Lachit Barphukan Police Academy and lay foundation stone for housing projects of the Police Academy in presence of Chief Minister Himanta Biswa Sarma and Union Minister of Ports, Shipping and Waterways, Sarbananda Sonowal at Dergaon before departing for Mizoram. The Union Minister will attend a programme of Assam Rifles at Aizawl in the afternoon and later return to Guwahati for an overnight stay. The Home Minister on Sunday will address the 57th Annual Conference of All Bodo Students Union at Dotma in Kokrajhar district and later in the day, Mr. Shah will review the Implementation of New Criminal Laws for North-Eastern States in Guwahati with the Chief Ministers of North Eastern states before returning to New Delhi in the evening.

**NORTHEAST - SAFFRON HUB**

Union Minister of State (Independent Charge) for Science and Technology Jitendra Singh today said that Northeast is a key driver for India to realise the vision of Viksit Bharat and the region will also become the country’s next saffron

hub. Dr. Singh said that the government's Mission Saffron initiative has since 2021 expanded saffron cultivation across Sikkim, Arunachal Pradesh, and Meghalaya. For the ambitious plan, he laid down the foundation stone for the new permanent campus of the North East Centre for Technology Application and Reach (NECTAR) in Shillong. Dr. Singh said that large-scale cultivation is now underway at Menchukha of Arunachal Pradesh and Yuksom of Sikkim, with plans to extend to Nagaland and Manipur. It will turn Northeast region as India's next saffron hub after Jammu and Kashmir's Pampore. The initiative strategically utilises uncultivated land, enhancing agricultural potential without disrupting existing crops.

**RBI GOVERNOR-GREEN ENERGY**

RBI Governor Sanjay Malhotra said that India has taken the lead in providing finance to renewable energy projects by including them in 'priority sector lending' to accelerate the country's transition to a low carbon economy in the fight against climate change. Addressing a policy seminar on Climate Change Risks and Finance in New Delhi yesterday, the Reserve Bank of India Governor said that Central Banks in Advanced Economies have traditionally followed an asset neutral approach, on the other hand Central Banks in emerging markets and developing economies have adopted directed lending policies to channelise credit to certain sectors of their economies given their individual country circumstances and developmental objectives. He highlighted that India's priority sector lending guidelines facilitate credit to be channelled to renewable energy projects - solar, biomass based, windmills, micro-hydel plants and non-conventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification projects as part of priority sector lending.